మాను దిద్దగ వచ్చు మరి వంపు లేకుండ
దిద్దవచ్చు రాయి తిన్నగాను
మనసు దిద్దగలర మరి వంపు లేకుండ
వినుడు భారతీయ వీరసుతుడ!

విద్యార్థులారా!

మనసు చాలా విచిత్రమైనది. మనసు చాలా వేగమైనది. మనసు చాలా చంచలమైనది. మహా బలమైనది మనస్సు. ఇక్కడ మనిషి ఉండగా కొన్ని వేల మైళ్ళ దూరము పరిగెత్తుతుంది మనసు. ఒక క్షణములో వేల మైళ్ళ ప్రయాణము చేసి అక్కడి దృశ్యములను చూడగలుగుతుంది. 'చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢం. మహా దృఢమైన మనస్సును మహా చంచలమైన మనస్సును మహా బలమైన మనస్సును ఏరీతిగా అరికట్టగలము.' అన్నాడు అర్జునుడు.

ఈ మనస్సుకు రెండు తత్త్వములు ఉంటున్నవి. ఒకటి పశుత్వము. రెండవది మనుష్యత్వము. పశుత్వము, మనుష్యత్వము అనగా ఏమిటో గుర్తించటానికి ప్రయత్నించాలి. కామ క్రోధ లోభ మద మాత్సర్యములనే అరిషడ్వర్గములకు లోనై అనేక వాసనలకు లొంగి తద్వారా కేవలము పశువు వలె ప్రవర్తిస్తూ మానవత్వము విస్మరించి చెడుమార్గము పట్టి పశువుగా దిగజారిపోతుంది మనసు. రెండవది భగవంతుడు ప్రసాదించిన మతిని, స్థితిని, గతిని, సంపత్తిని సద్వినియోగపరచుకొని తద్వారా దివ్యత్వమైన మానవత్వము వహించి, తద్వారా దేశమునకు ఎన్నో ఉపకారములు సల్పుతూ వస్తుంది. ఈ మంచి చెడ్డలకు మనసే మూలకారణము. మనసునందున్న మంచితనము మరొక దానియందు లేదు. మనసునందున్న చెడ్డతనము కూడా మరొక దానియందు లేదు. ఎంత మంచిదో అంత చెడ్డది.

మనసు చాలా పరిశుద్ధమైనది. ఇది సంగదోషమును పురస్కరించుకొని మనస్సు మంచి చెడ్డలుగా రూపొందుతుంది. ఒక పరిశుద్ధమైన న్యూస్ పేపరు ఒకటి ఉంటున్నది. ఈ

న్యూస్ పేపరులో మంచి సుగంధమునందించు మల్లెపూలు పొట్లము కట్టినప్పుడు ఈ మల్లెపూల సుగంధము న్యూస్ పేపరుకు అందుతుంది. ఈ న్యూస్ పేపరుకు ఈ సుగంధము రావటానికి కారణము ఏమిటి? ఈ సుగంధము గల మల్లెపూలను చుట్టిపెట్టటం చేత సుగంధము నందించింది. ఆ న్యూస్ పేపరునందు కొన్ని పకోడాలు పొట్లము కట్టినప్పుడు న్యూస్ పేపరుకు కూడా పకోడా వాసన వస్తుంది. పకోడా సంపర్కము చేత న్యూస్ పేపరుకు కూడ అట్టి వాసనే వచ్చింది. ఆ న్యూస్ పేపరులో ఉల్లిగడ్డ పొట్లం కట్టినప్పుడు ఈ పేపరుకు ఉల్లిగడ్డ వాసనే వస్తుంది. ఈ పేపరుకు స్వతసిద్ధమైన వాసన ఏమీ లేదు. ఎట్టి పదార్థముతో ఈ న్యూస్ పేపరుతో చుడతామో అట్టి పదార్థము యొక్క వాసన పొందుతుంది. అదే విధంగా మనస్సును మంచి మార్గములో ప్రవేశపెట్టినప్పుడు అది మంచిదిగా రూపొందుతుంది.

ఎట్టిది మంచిమార్గము? సద్భావములు, సచ్చింతలు, సత్ప్రవర్తన, సదాలోచనలు సత్సంగము ఇలాంటి పవిత్రమైన దివ్యమైన భావముల చేత ఆధ్యాత్మిక సంబంధమైన వృత్తుల చేత, నైతిక భావముల చేత, ధార్మిక కర్మల చేత సంపర్కము ఉండినప్పుడు ఈ మనస్సు వింత మంచిగా రూపొందుతుంది. దుర్గుణముల చేత, దురాలోచనల చేత, దుస్సంగము చేత, దుష్ప్రవర్తన చేత ఇది మహా దుర్గుణముగా మారిపోతుంది. ఒక దుష్టురాలిగా మారిపోతుంది. మనస్సు. మనస్సుకు మంచి చెడ్డలు ప్రత్యేకంగా వచ్చేవి కావు. ఈ సంపర్కము యొక్క ప్రభావము చేత మన స్వాభావికమైన మంచి చెడ్డలుగా రూపొందుతూ వస్తుంది. మంచి మనస్సు మనం కలిగి ఉండాలంటే మంచి సంగములో మనం చేరాలి. అయితే ఒక్కొక్క సమయంలో మంచి చెడ్డగా కనిపిస్తుంది. చెడ్డ మంచిగా కనిపిస్తుంది. ఎవరు మంచివారో ఎవరు చెడ్డవారో తెలుసుకోటం అశక్యము. మంచి సంస్కారం మంచి నడత మంచి మాటలు మంచి ప్రవర్తన మనను కొంత వరకు గుర్తింపచేస్తాయి మంచి వారి క్రింద. కనుక ప్రతి మానవునికి సంస్కారం అత్యవసరము. ఈ విధముగా దుర్గుణములను దూరము చేసే సద్గుణములను పోషిస్తూ రావాలి.

ఒకానొక సమయములో షిరిడీలో బాబా కూర్చుని ఫక్కున నవ్వుతున్నాడు. ఎవరికి ఏమీ అర్థము కాలేదు. కొంతమంది పిచ్చివాడని తలుస్తుంటారు. కొంతమంది ఇతడొక వైరాగియని భావిస్తుంటారు. కొంతమంది ఫకీరు అని విశ్వసిస్తూ ఉంటారు. పిచ్చివాడనుకున్న వారికి పిచ్చివాడుగానే కనిపిస్తాడు. ఫకీరు అనుకునే వారికి ఫకీరుగానే కనిపిస్తాడు. బాబా నవ్వుతూనే నవ్వుతూ

23069603

ఓరేయ్ కులకర్ణి ఆక్ అన్నాడు. అక్కడ ఒక కులకర్ణి ఉండేవాడు. అతని పూర్తి పేరు అప్పాకులకర్ణి. 'ఏమిటి బాబా' అడిగాడు. తన జేబులోనుండి రెండు కాసులు తీసి ఇచ్చి, 'నీవు జల్గాం వెళ్లి అక్కడ నానా ఉంటాడు తీసుకొనిరా' అన్నాడు. ఈ నానా తహసిల్దారుగా పని చేస్తూ ఉండేవాడు. ఆనాటి పరిస్థితిలో తహసిల్దారు అంటే చాలా గౌరవింప తగినది. ఈ రెవెన్యూ సంబంధమైన వన్నీ తహసిల్దారు దగ్గరకే పోయేవి. ఇంతే కాకుండా పదవికి తగినట్లే కాకుండా సంస్కృతము నేర్చిన వాడు యీ నానా. గొప్ప విద్వాంసుడు. మంచి పదవిలో ఉన్నాడు. గొప్ప పేరున్నాటివి. ఈ మూడింటిని పురస్కరించుకొని అహంకారం కూడా అధికమై పోయింది. ఈ కులకర్ణి వెళ్లిన తక్షణమే ఎందుకోసం వచ్చావు అన్నాడు. 'బాబా నిన్ను తీసుకొని రమ్మన్నాడు' అన్నాడు. 'ఛీ. వెళ్లు నీకు బుద్ధి లేదా. ఎవరో ఎక్కడో ఒక ఫకీరుంటే వాని దగ్గరకు నేను పోవాలా? నేను తహసిల్దారును. గొప్పవాడను. అధికారిని. విద్వాంసుడను. నన్ను వాని దగ్గరకు పొమ్మంటున్నావా? వెళ్ళమన్నాడు. ఈ వార్త బాబాకు చెబితే తిరిగి వెళ్ళి తీసుకు రమ్మని చెప్పాడు. అనేక పర్యాయములు నేను నానాను చూడాలి. నానాను చూడాలి అని ఒక పిచ్చివాని వలె అరుస్తున్నాడు బాబా. ఈ కులకర్ణి ఏమిటిది నన్ను కూడా అవమానపరుస్తున్నాడు ఈ నానా. ఇంత అహంకారియైన నానాను చూడటంలో బాబాకు గల ఆప్యాయత ఏమిటి? అని అర్థము చేసుకోలేక పోయాడు. కడపటికి ఈ కులకర్ణి పోయి, నానా కాళ్లు పట్టుకుని బాబా నిన్ను చూడాలని ఆశిస్తున్నాడు. తప్పక నీవు రావాలని గట్టిగా పట్టాడు. అప్పుడు చెప్పాడు 'నానా. నీ కోసమై నేను వస్తున్నాను. కాని బాబాను చూడటానికి రావటం లేదు. అతనికి నాకు ఏ విధమైన పోలికలు లేవు. అతనిని చూడనక్కర లేదు.' అన్నాడు. నా ప్రార్థన మన్నించి మీరు తప్పక రావాలి అని కులకర్ణి కోరాడు. నానా షిరిడీ వచ్చాడు. నమస్కారం కూడా చేయలేదు. ఎందుకండి పిలిపించారు. నీకు, నాకు ఏమి సంబంధము? నేను పెద్ద అధికారిని. నీవు బికారివి. నీతో నీకేమి పని. నీతో నాకేమి పని. దగ్గరకు వచ్చాడు బాబా. బేటా. బైఠో. ఉద్రేకము మంచిది కాదు. అహంకారము మంచిది కాదు. నీ అహంకారము వలన నాకేమి నష్టం లేదు. నీ అహంకారము నీకే నష్టము. కూర్చో నేను చెబుతాను. నానా కూర్చున్నాడు. ప్రస్తుత పరిస్థితిలో నీకు, నాకు ఎట్టి సంబంధము లేదు. కానీ పోయిన జన్మలో నీకు నాకు చాలా సన్నిహిత సంబంధము ఉంది. ఆ విధమైన సంబంధ బాంధవ్యము ఉండటం చేత నిన్ను చూడాలని ఆశించాను. అప్పుడు నానాకు మరింత కోపం వచ్చింది. ఏమిటి present పరిస్థితిలోనే ఏమి సంబంధం లేనప్పుడు ఎప్పుడో pastలో నీకు ఏమి సంబంధం ఉంది. తెలియని కాలగర్భంలో కలసిపోయింది. ఇలాంటి విషయాలలో

నాకు నమ్మకము లేదన్నాడు. బాబా లేచి దగ్గరకు వచ్చి తన హస్తమును కన్నులపైన పెట్టాడు. కన్నులు తెరిచాడు నానా. past life చరిత్ర కన్పించింది. ఇది నా భ్రమ. దీనిని నేను నమ్మను. నా past నాకు కనిపిస్తున్నది. నీ past నాకు కన్పించాలి కదా! తిరిగి బాబా తన కన్నులు ముట్టుకొని తిరిగి నానా కన్నులు ముట్టుకున్నాడు. బాబా పూర్వం ఎవరో నానా పూర్వం ఎవరో ఈ రెండు కూడా కన్పించాయి నానాకు. సాష్టాంగ నమస్కారము చేశాడు. బాబా! తెలియక మేము చాలా మూర్ఖత్వాన్ని పొందుతాము. తెలియనప్పుడు తెలియని వానిలా ఉండము. తెల్సిన వానిగా మేము నటిస్తాము. మీరు తెలిసి కూడా తెలియని వారిలా ఉంటారు. ఇదే భేదము. భగవంతునికి భక్తునకు. తెలియక పోయినా తెలిసినట్లు నటించేవాడు భక్తుడు. తెలిసి కూడా తెలియని వాడుగా ప్రవర్తించేవాడు భగవంతుడు. ఏమీ తెలియని వాడులా ఉంటాడు అన్నీ చేస్తాడు. ఏమీ చేయని వానిలా ఉంటాడు. అన్నింటిని ఆకర్షిస్తాడు. ఏమీ ఆకర్షించని వానిలా ఉంటాడు. ఇదే దైవత్వమునకు జీవత్వమునకు ఉన్న భేదము.

ఇవన్నీ మనకు ప్రాప్తించాలంటే నిశ్చలమైన మనస్సు, నిర్మలమైన భావము, చలించని మనస్సును భ్రమించని దృష్టిని మనం అభివృద్ధి గావించుకోవాలి. ఎలాంటి పరిస్థితియందు సందేహమునకు అవకాశము ఇవ్వకూడదు. దానికేమాత్రము లొంగ కూడదు. ఆ దింయుగాకు మనం కృంగకూడదు. అనుగ్రహమునకు పొంగకూడదు. పొంగి కృంగని సమత్వము వహించుటకు తగిన కృషి చేయాలి. ఇది పరిపూర్ణమైన విశ్వాసమునందు మాత్రమే ప్రాప్తిస్తుంది. దివ్యత్వము ఒక ప్రత్యేక రూపము ధరించి రాదు. ఇటువంటి దివ్యత్వము మానుషాకారము ధరించి మాత్రమే వస్తుంది. దైవం మానుషరూపేణా. మానుషాకారము లేక మనుష్యులను సమీకరించుటకు వలకాదు. పురందరదాసు చెప్పాడు. రాతి నాగును చూచి కండ చక్కెర పెట్టి అనేక ప్రదక్షిణాలు చేసి నమస్కరిస్తుంటారు. కాని అదే నాగుపాము ప్రత్యక్షమైనప్పుడు రాళ్ళతో కొట్టి హింసిస్తున్నారు. భగవంతుడు సామీప్యాన్ని, సారూప్యాన్ని, సాయుజ్యమును అనుగ్రహించటానికి మానుష రూపము ధరిస్తాడు. మనిషికి మనిషి సమీపముగా ఉండటానికి అవకాశముంది. మనిషిని మనిషి అర్థము చేసుకొనటానికి తెలివితేటలుంటాయి. మానవుని మనస్సు పరిమితముగా ఉంటుంది. ఇది below senses. భగవత్తత్త్వము beyond senses. దానికి దీనికి ఏమాత్రము అర్థము చేసుకోటానికి వీలులేదు. కనుక మానవుని సన్నిహితము పెంచుకోటానికి, స్నేహము పెంచుకోటానికి, సమీపత్వము

రావటానికి, సంభాషణాలు సల్పటానికి, సాన్నిత్యలము ఇవ్వటానికి మనుష్యత్వమే ప్రధానమైనది. అట్లు కాకుండా నేను భగవంతుడనని శంఖ చక్రగదా ధారిగా వస్తే భక్తుడు పరుగెత్తిపోతాడు. ఇవన్నీ అసహజమైనవి. సహజము నను సహజమే కావాలి. అందువలన భగవంతుడు మానవాకారము ధరించి మానవాకారములో నున్న భగవత్ తత్వము అభివృద్ధి పరుస్తాడు.

రావటం అంటే పైనుంచి క్రిందకు దిగటం కాదు. దివ్యమైన స్థాయినుండి మానవ స్థాయికి రావటం. ఏ స్థాయికి వచ్చినంత మాత్రమున భగవత్ తత్వము ఏమాత్రము కించిత్ తరుగటానికి వీలుకాదు. నేలపైనున్న పిల్లను తల్లి ఎత్తుకోవాలంటే తల్లివంగి ఆ బిడ్డను చేతులలో ఎత్తుకుంటుంది. తల్లి వంగినంత మాత్రమున బిడ్డకు లొంగినట్లు కాదు. అదే విధముగా భక్తులను ఉద్ధరించటాని, భక్తుల క్షేమాన్ని గుర్తించాలని భగవంతుడు వస్తుంటాడు. ఈ భక్తోద్ధారణా నిమిత్తమై వారి స్థాయికి దిగుతుంటాడు. ఈ దిగినంత మాత్రమున మానవుడు భ్రమిస్తుంటాడు. దైవమంటే ఇట్లా ఉంటాడా. సామాన్య మానవునిగా సంచరిస్తున్నాడు. సామాన్య మానవునిగా పలకరిస్తున్నాడు. ఇదంతా దైవమునకు తగిన స్థాయి కాదే. అతీతమైనదిగా ఉండాలని భావిస్తాడు. మానవాకారములో నున్న తత్వమునే మీరు అర్థము చేసుకోలేనప్పుడు మానవాతీతమైన తత్వాన్ని మీరు ఏ రీతిగా అర్థము చేసుకోగలరు? అసాధ్యము. కనుక మీరైనా ఆ స్థాయికి రావాలి. దైవమైనా మీ స్థాయికి రావాలి. అప్పుడే సన్నిహిత సంబంధ బాంధవ్యము గుర్తించటానికి వీలవుతుంది. దైవము సామాన్య మానవుని వలె సంచరించిన మాత్రమున దైవముగా భావించుకోకుండా ఉండకూడదు.

, సర్వులు దైవస్వరూపులే. ఆకారములు వేరు వేరుగా ఉన్నాయిగాని ఆత్మతత్వము ఒక్కటే. అటువంటి అవిభక్తమైన సత్య తత్వము గుర్తించటానికి మొట్టమొదట ప్రయత్నించాలి. అనేక జన్మల సంస్కారము ఆయా జన్మలలో పరిహారము గావిస్తుంది. ఏ జన్మములో ఎవరు ఏ విధమైన రూప నామములను ధరించారో ఆ నామ రూపములను వారికి నిరూపించినా నమ్మలేక పోతుంటారు. కారణం ఏమిటి? ఆ జన్మములో ఆ రూపములో నున్నారు. ఆ జన్మను మరచిపోయారు వీరు. రెండు తెలిసినా ఒక్కొక్కసారి విశ్వసించలేక పోతుంటారు. ఒక చిన్న ఉదాహరణ. నను తెలుగు ఇంగ్లీషు తెలుసు. కాని తెలుగు మాట్లాడే సమయంలో ఇంగ్లీషు పదాలు రావు. ఇంగ్లీషు పదాలు రాకుండా పోయినంత మాత్రమున ఇంగ్లీషు రాదని అర్థం. ఇప్పుడు అనిల్ కుమార్ ఇంగ్లీషులో ట్రాన్సులేషన్ చేస్తున్నాడు. ఇంగ్లీషులోకి తర్జుమా చేయాలంటే తెలుగు తెలిసుండాలి కదా! అతనికి తెలుగు తెలుసు. కాని translation లో ఇంగ్లీషు మాత్రమే ఉపయో

...పెడుతున్నాడు. అదే విధముగా past life తెలుసు. present life తెలుసు కాని present లో concentrate చేయుటం వలన past life మరచి పోతుంటారు. తిరిగి దాన్ని దర్శించినప్పుడు అది గుర్తు వస్తుంది. past is past forget the past. future is not sure dont brood over the future. Present. This is very important. This is not ordinary present omnipresent. దీనిని మొట్టమొదట గుర్తించాలి. ఇది ఎప్పుడూ omni present. Past results present లో ఉంటున్నాయి. Future result present లో ఉంటున్నాయి. ఉదయం ఏమి తిన్నావో అదిప్పుడు త్రేపు వస్తుంది. ఇప్పుడు ఏమి తింటావో future లో అదే త్రేపు వస్తుంది. Past వృక్షము future వృక్షము. Present seed. seed లేక వృక్షము లేదు. Past వృక్షమునకు, present వృక్షమునకు present seed మూల కారణము.

దీనిని పురస్కరించుకొనియే భగవద్గీతయందు 'బీజం మాం సర్వ భూతానాం' అన్ని భూతములందు విత్తనము నేనే. ఈ దివ్యత్వమునకు జన్మమే లేదు. అన్ని జన్మములే. అన్ని రూపములు తనవే. నిన్న చెప్పాను లక్ష్మీబాయి చపాతీలు తి కు వచ్చినప్పుడు కుక్క తింటే నేనే తిన్నాను అన్నాడు బాబా. భగవంతునికి అధికము, హీనము అనే భేదము లేదు. ఆకారములు వేరు నామములు వేరు ఉన్న దైవత్వము ఒక్కటే. అదే ఏకాత్మ భావము. మనస్సు ఒక్కటే అనేక రూపములు ధరిస్తుంది. దీనికి కారణం ఏమిటి? అనేక సంకల్పముల చేరిక చేతనే రూపములు తాను మార్చుకుంటుంది. ఏ ఏ రూపములు ధరిస్తుందో ఆయా రూపమునకు తగినట్లు act చేయవలసి వస్తుంది. రూపము వేరు action వేరు వేరు కాదు. పూర్వము నాగయ్య అని గొప్ప actor ఉండేవాడు. ఈ నాగయ్య త్యాగయ్య వేషము వేశాడు. ఈ త్యాగయ్య వేషము వేసినప్పుడు త్యాగయ్య వలె నటించాలిగాని త్యాగయ్య వేషము వేసి నాగయ్య వలె నటిస్తే రాళ్ళు పడతాయి. స్టేజి పై త్యాగయ్య స్టేజి వెనుక నాగయ్య. ఈ ప్రకృతిలో మీరు ప్రత్యేకమైన వారే. ప్రకృతికి అతీతమై పోతే మీరు నేను ఒక్కటే.

మంచి చెడ్డలకు మూలకారణం మనసే. మనయేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః ...ఎన్నో. అనేక సమయములలో పిల్లలకు చెప్పాను. ఒక Lock and key ఉంటున్నది. key తీసుకొని lock లో పెట్టి right side కి turn చేస్తే open అవుతుంది. left side కి turn చేస్తే lock అవుతుంది. ఒకే lock ఒకే key కాని turn చేయుటం వేరు. మన హృదయమే lock మన మనస్సు key. హృదయములో మనస్సు పెట్టి దైవము వైపు త్రిప్పినప్పుడు deattachment. మనస్సు హృదయంలో

పెట్టి జగత్తు వైపు చూడు attachment. నీ కన్నులు ఒక్కటే జగద్భావముతో చూచినప్పుడు ఇది ప్రపంచముగా మారిపోతున్నది. ప్రకృతిని దైవ భావముతో చూచినప్పుడు ఇదే దైవముగా రూపొందుతుంది. ఎప్పుడా దైవమును చూడాలని ఆశిస్తున్నావు. నీవు చూస్తున్నావు దైవమును, చూడటం తో దైవమే. ఈ సర్వమూ విరాట స్వరూపమే. ప్రతి పదార్థము దైవ స్వరూపమే, ప్రతి వ్యక్తి దైవ స్వరూపమే. ప్రతి విషయము దైవ స్వరూపమే. దైవ స్వరూపము చూస్తూ నేను దైవమును చూడాలనుకోటం ఎంత సంకుచిత మనస్సు అది. దైవమంటే ఎట్లా ఉంటాడని నీవు అనుకున్నావు. ఏ దానిని చూస్తే దైవమని విశ్వసిస్తావు. దైవమంటే ఎట్లా ఉంటాడో నీకే తెలియదు. అలాంటప్పుడు నీవు దేనిని చూచి దైవమని విశ్వసిస్తావు. అదే మూర్ఖత్వము. సర్వము దైవత్వమే. అద్వైత విశ్వాసము గాఢంగా పెట్టుకొన్నప్పుడు దీనికి మించిన విశ్వాసము మరొకటి లేదు.

ఒకానొక సమయంలో పరీక్షిత్ మహారాజు శుకుని ప్రశ్నిస్తున్నాడు. ఏడు దినములలో తన జీవితము గతిస్తుంది. అది ఋషి శాపము. ఈ ఏడు దినముల కాలము ఎందుకు వ్యర్థము చేయాలి? దైవచింతనలో సార్థకము గావించుకుంటానని శుక మహర్షిని పిలిపించుకొని అనేక బోధలు వింటున్నాడు. శుకుడు బ్రహ్మచారి. అలాంటివాడు గోపికల తత్త్వము చక్కగా వర్ణిస్తూ వచ్చాడు. పరీక్షిత్తుకు సందేహము కలిగింది. స్వామి! గోపికలు ఏ విద్యలు తెలియనివారు. ఎట్టి సాధనలు చేయనివారు. ఎట్టి వేద శాస్త్ర ఇతిహాస పురాణములు వారికి తెలియవు. ఇలాంటి గోపికలకు భగవంతుడు ఏ విధముగా వశమైపోయాడు. 'పిచ్చివాడా! వేదశాస్త్ర ఇతిహాస పురాణములు తెలిసినంత మాత్రమున దైవాన్ని చూడగలుగుతున్నారా అందరు. వేదశాస్త్ర ఇతిహాస పురాణములు వర్ణించుటకు కాని దర్శించుటకు హృదయ పవిత్రత ఉండాలి. శాస్త్రములు చదివినంత మాత్రమున ప్రాపంచిక సంబంధమైన జ్ఞానము లభించవచ్చు. ఇది ప్రాకృత జ్ఞానమే గాని దివ్య జ్ఞానము కాదు. దివ్యజ్ఞానము కావాలంటే ఈ శాస్త్రము కాదు ప్రధానము. ఈ శాస్త్రము మానసిక తత్త్వమును మారుస్తుంది. రామాయణము పెట్టుకొని ఒక పిల్లవాడు పేజీ పేజీ తిప్పుతున్నాడు. అదే రీతిగా ఒక పండితుడు కూడా పేజీ తిప్పుతున్నాడు. ఇతను గొప్ప పండితుడు, పిల్లవాడు అజ్ఞాని. కానీ పేజీలు తిప్పటం ఒకటే. పిల్లవాడు బొమ్మలు చూస్తున్నాడు. పండితుడు విషయము చూస్తున్నాడు. ఇదే వ్యత్యాసము.

ఒకానొక ఆఫీసరు ఆఫీసులో ఉన్నాడు. ఇంటిలో పిల్లవాడు రోదన చేస్తుంటే భార్య పంపించింది తండ్రి దగ్గర పోయి కూర్చోమని. తండ్రి ఆఫీసులో ఉన్నాడు. పిల్లవాడు అక్కడ కూడా

పేపర్లు లాగి అల్లరి చేస్తున్నాడు. పక్కన map ఉంది. map ను ఇచ్చి కత్తిరించి సరిచేయమన్నాడు పెట్టాలని. world map లో ఏ దేశము ఎక్కడుంటుందో తెలియదు. తిప్పి చూశాడు వెనుక ఒక మనిషి బొమ్మ ఉంటున్నది. సులభంగా మనిషిని అర్థము చేసుకున్నాడు. చేతులు ఎక్కడ ఉండాలి కాలు ఎక్కడుండాలి. కత్తిరించిన పేపరంతా కూర్చుతూ వచ్చాడు. మనిషిని కూర్చేటప్పటికి తిప్పిచూస్తే world map గా వచ్చేసింది. తనకు తెలియని world map correct గా వచ్చింది. ఎందుకు correct గా వచ్చింది.. మనిషి correct గా వచ్చేటప్పటికి world map correct గా వచ్చింది. మొట్టమొదట మనిషి మనిషిగా మారితే ప్రపంచమంతా మంచిగా ఉంటుంది. మొట్టమొదట మనిషి మనిషిగా మారు. మనిషి మనిషిగా ప్రవర్తించు. మనిషి మనిషిగా జీవించు. ఇదే మానవత్వము. మనిషి అడ పశువుగా మారిపోతే ఇంక ఏ విధముగా ప్రపంచము చూడగలరు? ఇది అసాధ్యము. మొట్టమొదట నీవు మనిషిగా జీవించు. పశువుగా దిగజారవద్దు. రాక్షసుడుగా రూపొంద వద్దు. మనిషి మనిషిగా బ్రతకాలి. అదే బాట. అదే సదివ్యత్వమునకు మార్గము.

ఈనాడు మానవుడు మానవుడుగా కావటానికి, పశువుగా మారటానికి, మాధవుడుగా రూపొందటానికి మనసే కారణము. మానవత్వము ప్రత్యేకంగా లేదు. పశుత్వము ప్రత్యేకంగా లేదు. దైవత్వము ప్రత్యేకంగా లేదు. మూడింటి ఏకత్వమే మానవత్వము. మంచి ప్రేమతత్వముతో, దయాగుణాలతో జీవించినప్పుడు నీవే దైవత్వముగా మారిపోతావు. నీవు ఇంద్రియలోలుడవై, ఇంద్రియములకు స్వాధీనమై వాటి చెప్పుచేతలతో బ్రతుకుతుంటే నీవు ఒక రాక్షసుడుగా మారిపోతావు. క్షణములో కోపము రావటము, క్షణములో ఉద్రేకము రావటము అన్నక్షణాలలోనే రూపొందుతుంటాయి. ఇది రజోగుణాలక్షణము. మంచిని చెడ్డగా చెడ్డను మంచిగా మార్పు చేసేది తమోగుణలక్షణము. కాబట్టి మానవుడు త్రిగుణాత్మక స్వరూపుడు. ప్రపంచము కూడా త్రిగుణాత్మక స్వరూపమే. త్రిగుణాత్మకమైన ప్రపంచములో త్రిగుణాతీతుడైన మానవుడుగా రూపొందాలి. త్రిగుణాత్మక మానవుడు త్రిగుణాతీతంగా మారిపోవాలి. అప్పుడే బ్రహ్మానందము ప్రాప్తిస్తుంది. భగవదాజ్ఞను శిరసా వహించు. భగవంతుని ఆజ్ఞను మనం పాటించాలి. భగవంతుని ఇష్టము మనం అర్థం చేసుకోవాలి. దైవత్వము అందరియందు ఉండినప్పటికి రూపనామములతో సాక్షాత్కరించింది అనే సద్భావము కలగాలి. రెండు దేహములు ఒకటే అనే భావము పెట్టుకుంటే ఏ మాత్రము సాధ్యము కాదు. దేహములు సమానమే. భావములు ప్రత్యేకమే. భగవంతుడు

బాహ్యప్రియుడుగానీ భావప్రియుడు కాదు. మానవుడు బాహ్యప్రియుడేగాని భావప్రియుడు కాదు. బాహ్యమును విస్మరించి భావమును పోషించుకోటానికి కృషి చేయాలి.

అవే ఆనాడు నానాకు కల్గిన ఎయిటా. అలాంటి నానా కట్టకడపటికి ఒకక్షణమైనా బాబాను వదల లేక పోయే వాడు. బాబా హుక్కా పీల్చాలనుకుంటే ముందు నానా పీల్చి బాబాకు అందించాలి. అంత సన్నిహితుడుగా మారిపోయాడు నానా. నానా లేక బాబా భోజనము చేసేవాడు కాదు. బాబా లేక నానా భోజనము చేసేవాడు కాదు. అట్టి సంబంధ బాంధవ్యము ఏర్పడిపోయింది. కాని అది సామాన్య మానవులు అర్థము చేసుకోలేరు. ఆయన లేక ఈయనే ఎందుకు భోజనం చేయకూడదని కొంతవరకు విమర్శిస్తారు. అది నా ఇష్టము నీవెవరు చెప్పేందుకు. నా భావము అట్లుంది. నా ఇంటనే భోజనము చేస్తాను. ఇంత దయామయుడుగా ఉంటున్నాడు దైవము 100% compassion 100% love. దీనికంటె మించినది మరొకటి లేదు. ఈ ప్రేమ తత్త్వము అందరు చక్కగా అర్థము చేసుకోవాలి. ఈ ప్రేమ యే సర్వుల యందు ఉన్నది. కాబట్టి సర్వులను ప్రేమించండి. ఎవరిని ద్వేషించకూడదు. కారణం ఏమిటి? మనము ఎవరినైనా ద్వేషిస్తే వారు మనలను ద్వేషిస్తారు. reaction resound and reflection. దైవత్వము లో మూడూ ప్రతిబింబిస్తు ఉంటాయి. ఎవరి జన్మము ఏనాడెట్టిదిగా ఉండేదో ఈ నాడు ఈ జన్మము ఏ రీతిగా ఉంటుందో ఎవరు చెప్పలేరు. అలాంటి వారికి ఎట్టి కారణము లేకుండా కార్యము జరుగుతుంది. వారు ఆశించక పోయినా భగవంతుడే వారిని ఎంచి వారిని లాగుతూ ఉంటాడు. కారణం ఏమిటి? past life ప్రాప్తియే మూల కారణము. పూర్వపు విత్తనమే ఈ నాడు మొలకగా వస్తుంది. విత్తనము లేక మొక్క ఎట్లా వస్తుంది. ఒక దినము సాయంకాలము బీచ్ లో తిరుగుతుంటే అంతా ఇసుకయే కనిపించింది. రెండవ దినము వర్షము కురిసింది. మరుసటి దినము బీచ్ కి పోయి చూస్తే పచ్చగా మొలకలు వచ్చాయి. నిన్న ఏ మొక్కలు లేవు. ఈ నాడు పచ్చగా కనిపిస్తున్నదంటే నిన్నటి దినము కూడా ఉంటున్నది. నిన్న విత్తన రూపములో ఉంటున్నది. ఈనాడు మొక్క రూపములో కనిపిస్తున్నది. నిన్న విత్తనము లేక ఈనాడు మొక్క రావటానికి వీలు కాదు. ఈ విత్తనము కనిపించదు. మొలక కనిపిస్తుంది. కనిపించనిదే మనకు వినిపిస్తుంది. వినిపించినదే తలపిస్తుంది. తలపించినదే మురిపిస్తుంది. మురిపించినదే మరపిస్తుంది. మనకు కనిపించనిది మురిపిస్తున్నది.

నీవు past life ఏమాత్రము విచారించవద్దు. ఏ సమయం వస్తే రెండు ఏకమైపోతాయి

23069610.

దైవం కోసం వేచి ఉండు. Don't waste time. time waste is life waste. ఒక్కొక్కరికి ఒక్కొక్క సంబంధము ఉంటుంది. ఈ సంబంధ బాంధవ్యములు ఒకరు చెబితే వచ్చేవి కాదు అది దైవత్వమునకు తప్ప మరొక దానికి వీలుకాదు. free will అంటారు యువకులు. ఎటువంటి అర్థము వస్తుంది ఈ free will. ఎవరికి లేదు. నేను ఏదో ఒక పని చేయాలి కనుక free will అంటారు. తక్షణమే సందేహాలు వస్తాయి అవుతుందా కాదా అని. ఇంక free will ఎక్కడుంది? ఆ యోచనకే అవకాశము ఉండ కూడదు. ఆ free will Divine power తప్ప మరొకటి కాదు. ఎవరికీ free will లేదు. ప్రపంచమునకు సైసి ఉంటు కావచ్చు. ఏపని చేయాలన్నా కొన్ని నిబంధనలకు కట్టుబడి ఉండాలి. కానీ దైవమునకు ఎట్టి కట్టుబాటు లేదు. ఏమైనా చేయవచ్చు. అది free will. ఆ పదము ఉపయోగపెట్ట కూడదు. ఒక్క దైవత్వమునకు మాత్రమే free will. అదే నిజమైన శక్తి. మానవుడు మానవుడుగా జీవించటానికి ప్రయత్నించాలి. తోటి మానవునితో మానవుని వలె ప్రవర్తించాలి. మానవుల మధ్యలో మృగమువలె నీవు ప్రవర్తించ వద్దు. ఎవరికైనా నమస్కరమంటే తిరునమస్కారమంటారు. ఎలాంటి భావముతో పలకరిస్తామో అలాంటి భావముతో ఎదురు పలుకవస్తుంది. మంచిగా మాట్లాడండి. మంచిగా ప్రవర్తించండి. మంచిగా నడుచుకోండి. మంచి పేరు తెచ్చుకోండి. ఆదర్శ వ్యక్తులుగా మీరు తయారు కావాలి. వ్యక్తిత్వము పోషించుకోటానికి పూనుకోవాలి. అప్పుడే మన జీవితము జై అనిపించుకుంటుంది.